

# సజల నయనాల కోసం

ఎలనాగ

**ఎలనాగ:** అసలు పేరు డా॥ ఎన్. సురేంద్ర. 1953లో కరీంనగర్ జిల్లాలోని ఎలగందులలో జననం. ఇంటిపేరు నాగరాజు. హైస్కూలు వరకు స్వగ్రామంలో, ఆ తర్వాత ఎం.బి.బి.ఎస్. వరకు చదువు హైదరాబాదులో. 1980 నుండి 1986 వరకు నైజీరియాలో ప్రభుత్వోద్యోగం. స్వదేశానికి తిరిగి వచ్చింతర్వాత 1989 నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో వివిధ జిల్లాల్లో వివిధ హోదాల్లో ఉద్యోగం. ఉద్యోగంలో వుంటూనే చిన్నపిల్లల వైద్యవిభాగంలో స్పెషలైజేషన్ చేసి ఆ తర్వాత సివిల్ సర్జన్‌గా, జిల్లా అధికారిగా పనిచేయటం విశేషం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ (A.P.V.V.P) కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారిగా ఉద్యోగం. ఆదిలాబాదు జిల్లాలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిగా వున్నప్పుడు, సంగారెడ్డిలో జిల్లా స్థాయి అధికారిగా పని చేసినప్పుడు పలు అవార్డులతోపాటు బంగారు పతకాలు లభించాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతూనే వుంది. సృజనాత్మక వ్యాసంగానికి వస్తే హైస్కూలు రోజుల్లోనే కవితారచనకు శ్రీకారం. ఆనాటి భారతి మొదలు నేటి పాలపిట్ట వరకు వివిధ పత్రికల్లో కవితలు, కథలు, వ్యాసాలు, పద్యాలు, సమీక్షలు, అనువాద రచనలు, ప్రామాణిక పజిళ్లు మొదలైనవి ప్రచురితాలు. సోమర్సెట్ మామ్ రాసిన ఆంగ్ల నవలిక The alien corn కు చేసిన అనువాదం 'కలుపుమొక్క' పేరుతో 2005లో వెలువడింది. ఆ తర్వాత గత సంవత్సరం (2009లో) 'వాగంకురాలు', 'పెన్మంటలు-కోకిలమ్మ పదాలు' అనే రెండు కవిత్వ పుస్తకాలు వచ్చాయి. రాష్ట్రస్థాయి కవితల, పద్యాల పోటీల్లో రెండు మూడు పురస్కారాలు అందుకున్నారు. తెలుగు నుండి ఆంగ్లంలోకి చేసిన అనువాదాలు కూడా కొన్ని ప్రచురితమయ్యాయి. శాస్త్రీయ సంగీతం (ముఖ్యంగా హిందూస్థానీ) అంటే పిచ్చి ఇష్టం. సాహిత్యంలో ఇంకా ఎంతో ఎదగాలన్నది ముఖ్య ఆశయం.

# సజల నయనాల కోసం

ఎలనాగ

*పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహాయంతో...*

పాలపిట్ట బుక్స్
హైదరాబాద్

**SAJALA NAYANALA KOSAM**
by
**ELANAGA**
Cell : 98669 45424

© : Poet

| | | |
|---|---|---|
| First Edition | : | November, 2010 |
| For Copies | : | Palapitta Books<br>16-11-20/6/1/1<br>403, Vijayasai Residency<br>Saleem Nagar, Malakpet<br>Hyderabad - 500 036<br>palapittabooks@gmail.com<br>Cell : 9848787284 |
| Printed at | : | Vipla Computer Services<br>(Designers & Multicolour Offset Printers)<br>Nallakunta, Hyderabad - 44<br>Ph : 040-276770078, 27676910 |
| Price | : | **₹ 50**<br>**$ 5** |

# ఒకమాట

ఆత్మలోకంలోకి ప్రయాణించగలవారే చిక్కనైన కవిత్వం రాయగలరు. ఈ కోవకు చెందిన కవి ఎలనాగ. వారి తొలి కవితా సంపుటి 'వాగంకురాలు' ఇందుకు సాక్ష్యం. లోలోపల కదలాడే భావనా పరంపరని కవిత్వం చేయడంలో వారు చూపే శ్రద్ధ రమణీయమైంది. మరీ ముఖ్యంగా భాషని జాగ్రత్తగా, పొదుపుగా, కచ్చితంగా, నిర్దిష్టంగా వాడటంలో వారు చూపే నేర్పరితనం అబ్బురపరుస్తుంది. కవితా వస్తువు ఏదైనా కావచ్చు, అభివ్యక్తిలో వైవిధ్యం, వినూత్నత ఉండాలి. భాష సొంపుగా, హృదయానికి దగ్గరగా వచ్చేలా ఉండాలి. పదచిత్రాల్లో నవ్యత చూపాలి. ఈరకమైన శ్రద్ధాసక్తులు వారికి ఉన్నాయని కొన్నాళ్ళుగా వారి కవిత్వం చదువుతుంటే అర్థమయింది. ఏదీ అలవోకగా రాయరు. ప్రతి కవిత వెనుక ఒక నిర్దిష్ట స్పందన, ఆలోచన ఉంటాయి. తదనంతరమే వ్యక్తీకరణకు ప్రయత్నిస్తారు. సంగీతంపై ఉన్న మమకారం, రసజ్ఞలోకాల్లోకి తీసుకెళ్ళగల గానగంధర్వుల్ని విన్న అనుభవం వారి కవిత్వంలో లయాత్మకతకీ, గాఢతకీ దోహదం చేసింది. మనసు పెట్టి చదివితే ఎలనాగ కవిత్వంలోని ప్రత్యేకతలు గోచరిస్తాయి. శీర్షికల్లోనే వారి విలక్షణతని పసిగట్టగలం. వారి కవిత్వంలో ఒకవిధమైన పరిమళం ఉంటుంది. ఏకకాలంలో అటు పద్య కవిత్వాన్ని, ఇటు వచన కవిత్వాన్ని రాస్తున్న ఎలనాగ తాజా వచన కవితా సంపుటి ఇది. వస్తువులో వైవిధ్యం, అభివ్యక్తిలో నవ్యత ఉన్నందునే ఈ పుస్తకాన్ని కవిత్వప్రియుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం. మా ఇతర కవిత్వ ప్రచురణల మాదిరిగానే ఈ సరికొత్త కవిత్వాన్ని పాఠకులు ఆస్వాదించగలరనే నమ్మకంతో ఈ పుస్తకాన్ని మీ ముందుకు తీసుకువస్తున్నాం.

**– పాలపిట్ట బుక్స్**

# కవితాక్రమం

మంత్రపుష్పం ........................................ 11
మృగయా వినోదం ........................................ 12
ప్రవాస ఖేదం ........................................ 14
మహోద్భుత మంత్రదండం ........................................ 16
చెట్టు స్వగతం ........................................ 18
అందమైన జీర ........................................ 19
లోటుపాట్లు ........................................ 20
మెట్టు నా ఆదర్శం ........................................ 21
సంగీత దిగ్గజం ........................................ 22
మణి దీపస్తంభం ........................................ 24
బహుళార్థ సాధకం ........................................ 26
చినుకు చేసిన మోసం ........................................ 28
రసోచితం ........................................ 30
అతకని రెండో రూపం ........................................ 31
అనుభూతి మాంత్రికుడు ........................................ 32
ద్రవ్యభాష – దైన్య ఘోష ........................................ 34
విధ్వంసక వరాహం ........................................ 35
ఆర్త నివేదన ........................................ 37
అవహేల ........................................ 39
కష్టపరిహారం ........................................ 41
నిష్ఫల (ని)వేదన ........................................ 43

అభాగ్య నగరం ........................................ 45
అందని మ్రానిపండ్లు ........................................ 47
ప్రబల కాంక్ష ........................................ 49
వాన చేసిన పాపం ........................................ 51
ఆక్రోశ భారం ........................................ 53
విచ్చుకోవాలి హృదయం ........................................ 55
గాన కళా ప్రాభవం ........................................ 57
ఆవాహన ........................................ 58
దమన సౌఖ్యం ........................................ 60
పరవశ హేల ........................................ 61
మాయకాలం - మహా సవాలు ........................................ 62
అనామక ఆసనం ........................................ 64
చేతల కవి ........................................ 65
సజల నయనాల కోసం ........................................ 67
ఆశయనిర్దేశం ........................................ 69
లోటు దిగులు ........................................ 70
ఫలితస్వప్నం ........................................ 71
యాభయ్యేళ్ల యాతన ........................................ 72
ప్రాణచిహ్నం ........................................ 74

# మంత్రపుష్పం

పసిపాపకు శైశవదశలో
మిసిమిని చేకూర్చే తల్లిపాల లాగ
కొన వూపిరితో కొట్టుమిట్టాడే
ప్రాణదీపాన్ని ఆరనివ్వని ప్రాణవాయువులాగ
సుగంధ పరిమళ ద్రవ్యం నిండిన ఈ మంత్రపుష్పం
సుతారంగా లోపల్లోపల మొగ్గవిచ్చి
ప్రసరిస్తుంది నాలో పావన జీవన కాంతిని-
పురాకృత పుణ్యఫలం లాగ
సంక్రమించిన ఈ మంత్రపుష్పం
ఎన్ని సంక్షోభ తప్త విషమ సంధ్యల్ని
సాంత్వన గాలుల్తో చల్లబరచిందో!
భావుకతా సంవేదనలు ముడిద్రవ్యాలైన
ఈ అపురూప ఆజన్మాంత జీవన పురస్కారానికి
ఎంతగా రుణపడివున్నానో ఎలా వివరించను?

కలంలోపల కమనీయ వసంత సోయగాల్ని చిలికి
కాయితమ్మీదికి ప్రవహింపజేసే ఈ మంత్రపుష్పం
చిట్టడవిలాగ దట్టంగా అల్లుకుపోయిన
చీకటి నడిమింటిలో వికాస ప్రకాశాన్ని
విరియజేసే ఈ ప్రసూనరాజం
ఎన్ని యుగాలుగానో నన్ను వెన్నంటి వస్తున్న
అరుదైన అదృష్ట సంపదకు ఆనవాలైన బీజం!

*(సోమవారం 'వార్త' 22-2-2010)*

*(7-1-2010)*

# మృగయా వినోదం

పైశాచికత్వం పలుపుతాడును తెంపేసుకుంది
హద్దులు మీరిన పాశవికత
విద్యాలయాల మీద విరుచుకుపడుతోంది
మృగయావినోదంలో రగిలిన రాక్షసత్వం
క్రూరత్వపు నిప్పుకణికల్ని చిమ్ముతూ
అనేకానేక లేతమొక్కల్ని
అగ్నిగుండాల్లోకి విసరేస్తోంది
ఈమధ్య కాలేజీలు
చిత్రహింసలకు చిరునామాలు
కావడంలో చిత్రమేముంది?

విచేష్టకు వికృతత్వం పరాకాష్ఠ
మానవ మృగ రిరంసా ప్రభావ
ఫలితమే మానసిక హింస

నిర్వచనం మారిన హద్దులకు
నిరుత్తరతే మిగులుబాటు
సంస్కారాన్ని వంచనకు గురిచేసి
నరాధములిచ్చిన బహుమానం కత్తివేటు
జూనియర్ల మీద ధాష్టీకం జులాయిల సొత్తు
కోతి చేతిలోని కొబ్బరికాయను
లాక్కోలేకపోవటం పెద్ద విపత్తు
బెదరిన లేడికన్నుల్లోని
చెదరిన ఆత్మవిశ్వాసం గురించి
ఎవడికి పట్టింపు?
చిత్రహింసలను తట్టుకుంటూ
పత్రహరితాన్ని పారబోసుకుంటున్న
మృదురాంకురాల సంగతి
ఎవడిక్కావాలి చెప్పు?
అయ్యలారా!
ఇక్కడ ప్రజాస్వామ్యానికి కాస్తున్నవి విశృంఖల
స్వాతంత్ర్యపు కుక్కమూతిపిందెలు

వెలుగుల్ని రువ్వడమా?
అది దివ్వెలు ఎన్నడో మరచిపోయిన పాత అలవాటు
వినోదం వెర్రితలలు వేస్తుంటే
చీమ కుట్టినట్టైనా లేకపోవడం
మనందరి గ్రహపాటు

*(ఆదివారం ఆంధ్రభూమి 6-12-2009)*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1805**

* * *

Read other books of Elanaaga @

**http://kinige.com/kbrowse.php?via=author&name=Elanaaga&id=677**